# ఏకమైయుండు

# (4:2-6)

ఒక రాత్రి తన యిద్దరు పిల్లలతో భోజనానికి వెళ్లిన ఒక స్త్రీ యొక్క కథ చెప్పబడింది. వారు భోజనం చేయడం సగంవరకు అయిపోయింది. అంతలో ఆ భోజన హోటల్ మెల్లగా నిండిపోనారంభించింది. అది కుటుంబం తిరిగి కలుసుకొనడం లాటిదిగా కన్పించింది. అక్కడికి వచ్చిన ప్రతివారిని ఒక గుంపు కుశల ప్రశ్నలు అడగడం కౌగలించు కొనడం జరుగుతుంది. ఒకరితో ఒకరు చిరునగవులు పంచుకొనడం నవ్వుకొనడంతో వాతావరణం నిండిపోయింది. “నేను నిన్ను ప్రేమిస్తున్నాను,” “ఎవరితోనైనా నేను మాట్లాడవలసిన అవసరముంటే నన్ను పిలువు” అని ప్రజలు ఒకరితో నొకరు చెప్పుకుంటున్నారు.

ఆ హోటల్లోనుండి దాటిపోక మునుపు, అలా వచ్చిన గుంపును గూర్చి ఆ స్త్రీ భోజనాన్ని అందించిన వ్యక్తిని అడిగింది. “మద్యపానం చేసేవారి ప్రేమలేని కూడికకు వారు ప్రతి శనివారం రాత్రి యిక్కడికి వస్తారు” అని ఆ వ్యక్తి బదులిచ్చాడు. ఆ స్త్రీకి పదమూడేండ్ల కుమారుడున్నాడు. “వారిలో చేరాలంటే, మద్యపానం చేయవలసి వస్తుందా?” అని ఆ బాలుడు అడిగాడు. అంత సన్నిహితంగా అతికియున్న గుంపులో భాగంగా ఉండాలని ఆ స్త్రీ వాంఛించింది – ఆ గుంపులో ఆమె ప్రేమను ఆదరణను కనుగొన గలిగింది.

ఒంటరిగా ఉన్నవారు తమ సమస్యల పరిష్కారాన్ని కనుగొనడానికి ఎక్కడికి వెళ్లగలరు? వారికి చెందినట్టి భావనను వారెక్కడ కనుగొనగలరు? ఏ గుంపైనా ప్రతివానికి బలాన్ని యిస్తుందా? ఆలాటి జనుల సమూహం ఉంది. చాల కాలం క్రిందటే దేవుడు దానిని ఉనికిలోనికి తెచ్చాడు. క్రొత్త నిబంధన దానిని సంఘమని, క్రీస్తు శరీరమని, దేవుని కుటుంబమని పిలుస్తుంది.

ఒంటరిగానున్నవారు, పరాయిగా ఉన్నవారు, సతమతమౌతున్నవారు అంగీకారాన్ని ప్రేమను పొందేలా క్రీస్తు శరీరాన్ని దేవుడు ఏర్పాటు చేశాడు. జీవితంలోని అన్ని రంగాలలోనుండి ప్రజలు మిశ్రితం కావాలనే ఉద్దేశంతో దేవుడు సంఘాన్ని రూపించాడు. వారు ఒకరి యెడల ఒకరు శ్రద్ధ కలిగియుండేలా, ఒకరికొరకు ఒకరు పని చేసుకునేలా, దయ చూపించేలా, క్షమించుకునేలా, ప్రోత్సహించుకునేలా ఏకంగా ఉండేలా దేవుడు సంఘాన్ని కోరుకున్నాడు.

ఈ ప్రాథమిక సత్యాన్ని గూర్చి ఆలోచించాం: క్రీస్తు శరీరంగా మనం ఎంత ఎక్కువగా ఏకమైయుంటామో, దేవుడు తమకు ప్రసాదించేదేమో దానిని ప్రజలు మన ద్వారా అంత

తేలికగా చూడగలరు.

ఈలాటి ఏకత్వాన్ని గూర్చి పౌలు ఎఫెసీయులకు యిలా వ్రాశాడు:

> కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత **ఆత్మ** కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను. శరీర మొక్కటే, **ఆత్మ**యు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణయందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు (4:1-6).

4:3లో "సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగియుండు"డని పౌలు క్రైస్తవులకు పిలుపునిచ్చాడు. "శ్రద్ధ కలిగియుండుడి" అనేదానికి గ్రీకు పదం *spoudazo,* అంటే, దేన్నీ దాచుకోవద్దు అని అర్థం. దీన్ని మనం జరిగిస్తునే ఉండాలని క్రియా వాచకం యొక్క కాలం సూచిస్తుంది.

తన సంఘం కొరకు యిది క్రీస్తు యొక్క మొదటి ప్రాధాన్యత. తన చేతులలో కాళ్లలో మేకులు కొట్టబడి సిలువపైకి ఎత్తబడడానికి కొంత ముందుగా, యేసు యిలా ప్రార్థించాడు,

> మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను. మనము ఏకమై యున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నాయందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారినికూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని (యోహాను 17:20-23).

ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనడంలో, ఒకరినొకరు ప్రేమించుకొంటూ, సహించుకొంటూ ఉండే ప్రజలను కనుగొనాలని క్రీస్తు ప్రభువు నిరీక్షిస్తున్నారు. తన ప్రార్థనకు ప్రతిఫలం వచ్చేలా ఆయన కోరుకుంటాడు.

ఈ ఐక్యత ఎలా సాధింపబడుతుంది?

## దేవుడు ఐక్యతను దయచేస్తాడు

ఏకత్వం దేవునితో ఆరంభమౌతుంది. ఏడు ఒకట్లను గూర్చి పౌలు వ్రాశాడు: "శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే ... నిరీక్షణ ఒక్కటే ... ప్రభువు ఒక్కడే ... విశ్వాసమొక్కటే ... బాప్తిస్మమొక్కటే ... దేవుడు ఒక్కడే." వీటన్నిటిలో ఎక్కువ నొక్కి చెప్పింది, దేవుని ఏకైకత్వం. దేవుని ఏకత్వమనే భావన ఆయననుండి వేరుచేయబడదు. తండ్రి, కుమారుడు,

పరిశుద్ధాత్మ అనేవారు ఏకమైయున్నారు. వారి ముగ్గురులో ఏ విధమైన విరోధ భావం నివసించదు. దేవత్వంలో మనం పరిపూర్ణమైన ఏకత్వం చూస్తాం.

వేరొక లోకంనందలి దేవత్వం యొక్క ఏకత్వంనుండి ఈ లోకానికి ఏకత్వం వస్తుంది. అది క్రీస్తు శరీరంలో ప్రత్యక్షమౌతుంది. ఆ ఒక్క శరీరం దేవుని కన్నులయందును మనస్సునందును ఏకమైయున్నట్టుంది. దానినంతటిని ఏకంగా కలిపి తెచ్చే ఒక్క ఆత్మ యున్నందున శరీరం ఒక్కటే అయ్యింది.

ఈ ఏకత్వం లోకంలోనికి ఒక్క నిరీక్షణ, ఒక్క విశ్వాసము, ఒక్క బాప్తిస్మము – వాటన్నిటికి పైగా ఒక్క ప్రభువునందు వస్తుంది. మనం ఒక్క ప్రభువునందే విశ్వాస ముంచుతాం. ఆ ప్రభువు తిరిగి వచ్చే దానిపై మన నిరీక్షణను నిలుపుకుంటాం.

ఈ లోకంలోనికి ఏకత్వం కుటుంబంనందు – దేవుని కుటుంబంనందు వస్తుంది. ఎందుకంటే – "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు," ఒకే కుటుంబం ఉంది.

"ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగియుండు"దని పౌలు క్రైస్తవులకు తెలిపినప్పుడు, ఐక్యతను "సృష్టించుడని" అతడు మనకు చెప్పలేదు. కేవలం దేవుడు మాత్రమే దాన్ని చేయగలడు. క్రీస్తులోనికి వచ్చినప్పుడు మనం ఏకమైయుంటాం. మనకు ఒకే తండ్రి, ఒకే ప్రభువు, మనలో నివసించడానికి ఒకే ఆత్మ ఉన్నారు. ఆ విషయం దేవుడు చూచుకుంటాడు.

దేవునిపై దృష్టి నిలుపుడని బైబిలు మనకు బోధిస్తుంది. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మయై ఉన్న దేవత్వంవైపు చూచేలా అది మనకు పిలుపునిస్తుంది. పరిపూర్ణ ఏకత్వము, పరిశుద్ధమైన పొందిక, దైవికమైన అనుబంధం, నిత్యనివాసముగల దేవత్వమైయున్నట్టు వారిని మనం చూడాలి. ఏకత్వానికి, పొందికకు, ప్రేమకు నిజమైన భావం మనం దేవత్వమునందు కనుగొంటాం. దేవత్వమందలి ఈ లక్షణాలచే ప్రోత్సహింపబడినవారమై, వాటిని ఈ లోకానికి మనం క్రీస్తు శరీరం ద్వారా ప్రదర్శించు వారమై ఉంటాం.

## ఏకత్వాన్ని వృద్ధిచేయు స్వభావ లక్షణాలు

ఏకత్వాన్ని మనం సృష్టించలేం, కాని ఏకత్వాన్ని వృద్ధి చేసేలా మనం ప్రవర్తింపగలం. "**ఆత్మ** కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగి ... దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని" పౌలు హెచ్చరించాడు (4:2). అవసరమైన మూడు గుణలక్షణాలను అపొస్తలుడు ప్రస్తావించాడు.

మొదటిగా, క్రైస్తవులు "వినయం కలిగియుండాలని"[1] అతడు చెప్పాడు. వినయం ఎక్కడనుండి వస్తుంది? నీ జీవితంలో కావాలని తీర్మానించుకుంటే "వినయం" వచ్చేదా?

వినయం దేవుని ఎదుర్కొనడంలో వచ్చేది. వినయానికి మాదిరులుగా బైబిల్లో ఉన్న ప్రజలందరిలోను ఒకే విషయం కామన్‌గా ఉంటుంది – అది దేవుని ఎదుర్కొనడం. దేవుని యొక్క గొప్పతనాన్ని, శక్తిని, గంభీరత్వాన్ని బట్టి వారు ఆశ్చర్యపోయారు. మోరీయ

కొండమీద అబ్రాహాముకు అది తటస్థించింది (ఆది. 22:1-18). మండుచున్న పొదలో మోషేకు అది ఎదురయ్యింది (నిర్గమ. 3:1-4:17). నక్షత్రాలతో కూడిన సృష్టికర్త యొక్క చేతి పనిని బట్టి దావీదు దిగ్భ్రమచెందాడు (కీర్తన. 19). దేవాలయంలో ముఖా ముఖి దర్శనం కలగడంతో దేవుని సముఖమందు తన చాలనితనాన్ని యెషయా గుర్తించగలిగాడు (యెషయా 6:1-5); మరియు అపొస్తలుడైన యోహాను పరవాసిగా చేయబడిన పత్మాసు ద్వీపంలో ప్రత్యక్షమైన మనుష్య కుమారుని పాదముల వద్ద సాగిలపడ్డాడు (ప్రకటన 1:12-17). దేవుని గొప్ప తనాన్ని జనులు ఎదుర్కొన్నప్పుడు, వారు తమ మోకాళ్లమీదికి దించబడ్డారు.

దేవుని గొప్ప తనాన్ని మనం గ్రహించేవరకు, గర్వం నిలిచియుంటుంది. ఫోటో కాపీ చేసేవాడు ఫోటోను మనకు కావలసిన సైజుకు ఎలా తగ్గిస్తాడో, అలాగే గర్వం దేవుని గూర్చిన మన భావాన్ని కుదించుతుంది. ఇతరులలోని విలువను గుర్తించే విషయంలో కూడ గర్వం చిన్న చూపు చూస్తుంది. దేవుని గొప్ప తనంతో ముఖా ముఖిగా మనం ఎదురుపడినప్పుడు, విలువలు సరియైన చోటుకి కుదుట పెట్టబడతాయి. దేవుడు నిజంగా ఏమైయున్నాడో దాన్ని గ్రహించడంవలన మనలను మనం చూచుకొనడంలోను యితరులను చూడడంలోను మార్పు వస్తుంది.

ఐక్యతను పెంపొందించే రెండవ గుణ లక్షణం "సాత్వికము."[2] సాత్వికమంటే ఏంటి? అది ఏది కాదో నేను చూపగలను. ఈ మధ్య ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నా కారు నిలిపాను. మరోవైపు వెళ్లే కారు ఎడమవైపు తిరిగేలా సిగ్నల్ యివ్వబడింది. నా ముందున్న డ్రైవర్ కారు తిప్పుతున్నాడు - కనీసం అది అతని ఉద్దేశమైయుంది. సగం తిరిగేసరికి, దానిలో ఏదో యిబ్బందిగా ఉన్నట్టు కదలడం లేదు. దాని వెనుక ఒక పచ్చ లారీ ఉంది. అందులో డ్రైవర్ ఆయా చోట్లకు వెళ్లి ఏవో పనులు చేయవలసియుండి విసుకుపడుతున్నాడు. హార్న్ పెద్దగా కొట్టి పని చేయని కారు డ్రైవర్ను చెడ్డ మాటలతో ఢీకొన్నాడు.

"వారు ఏమి చేయాలని మనం కోరుకుంటామో దాన్ని చేయని ప్రజలను మనం అలా ట్రీట్ చేస్తాం. ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు, తప్పులు చేసినప్పుడు లేదా మనం ఎదురు చూచునంతగా నిలువనప్పుడు వారియెడల మనం కఠినంగా ఉంటాం."

కోపపడకుండ లేక క్రోధం పెట్టుకోకుండ సాధువైనవారంగా నడుచుకోవాలని ప్రభువు మనకు పిలుపునిచ్చాడు. మనం సాధువులుగా ఉండేలా ప్రభువైన యేసు తన ఆత్మను మనకు యిచ్చాడు.

సంఘంలో పొందికను పెంచే మూడవ లక్షణం - "ఓర్పు" (గ్రీకు.: *makrothumia*), లేక "దీర్ఘశాంతము" (KJV). ఆది గ్రీకు పదానికి "దీర్ఘముగా వేచియుండు" అని అక్షరార్థం. "ముక్కోపికి" వ్యతిరేకమైనది. ముక్కోపాలు సంఘానికి సంబంధించనై కావు.

భోజనపు పొట్లాన్ని నీవు ఎప్పుడైనా పరీక్షించావా? మంచి పోషణకు అవసరమైన విటమినుల జాబితా ప్రక్కనే యివ్వబడియుంటుంది. మనం ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన విటమినులను అది చూపుతుంది. మన లేఖన భాగంలోనైతే, ఐక్యంగా ఉండడానికి కనీసంగా అవసరమైన గుణలక్షణాలను పౌలు పేర్కొన్నాడు. ప్రభువు సంఘంలో: వినయము, సాత్వికము, ఓర్పు కావాలి.

## ఐక్యతను భద్రపరచే కార్యం

ఐక్యతను నిలబెట్టడానికి అవసరమైన గుణలక్షణాలతోపాటు, అవసరమైన కార్యాన్ని పౌలు సూచించాడు. "ఒకనినొకడు సహించుచు ..." (4:2) అనేదాన్ని అతడు సూచించాడు. అది ప్రజలను సహించడంతో కూడినదైయుంది. అది పండ్లు కొరకడంతో కాదు, చేతులు మడుచుకొనడంలో కాదు; ప్రభువు వచ్చేవరకు ఒకరినొకరు సహించుకొంటూ ఉండాలి. ఒకరికొకరు శ్రేష్ఠమైనదాన్ని చురుకుగా వెదకుతూ కార్యాలు జరిగించాలి.

"ప్రేమ" అనే పదాన్ని మనం అలక్ష్యం చేయకూడదు. ప్రేమయందు ఒకరినొకరు సహించుకుంటూ ఉండాలి. ప్రేమ యొక్క పౌలు వర్ణనను జ్ఞాపకం చేసికో:

> –ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు (1 కొరింథీ. 13:4, 5).

నెమలి మరియు కొంగ అనేవాటిని గూర్చి ఏసప్ ఈ ఉపమానం చెప్పాడు:

> ఒక రోజు నెమలి, కొంగ అనేవి కలిసికొనడం తటస్థించింది. నెమలి తన సొగసైన పించాన్ని విప్పారజేసి చుట్టు అటు యిటు తిరుగుతూ, కొంగవైపు చిన్న చూపు చూస్తూ, తాను గుర్తించగల స్థితిలో లేని సామాన్యమైన జీవియన్నట్టు కొంగకు పరితాపం కలిగించ చూచింది.
>
> తిరస్కారంతో కూడిన ఆ గర్వపు ప్రవర్తన కొంగకు యిష్టం లేకుండాపోయింది. గనుక నెమలికి వినిపించేంత పెద్దగా, "సొగసైన పించాలు వాటిని ఉన్నతంగా చేయగలిగినట్టయితే, నెమళ్లు రమ్యమైన పక్షులే, కాని మేఘాలు దాటి ఎగురగలిగినంత గంభీరత వాటికి లేనిది భయంకరమైన లోపమైయుంటుంది" అంది. అప్పుడు కొంగ తన పొడవైన బలమైన రెక్కలు చాచి గాలిలోనికి దూసికొనిపోయింది. దానితో యింతకు ముందున్న దానిలో సగం తృప్తి కూడా తన విషయమై లేనిదిగా నెమలి విడిచిపెట్టబడింది.[3]

స్థానిక సంఘాలు ఉనికిలో ఉన్నంత కాలం, అందులోని సభ్యులు కుటుంబ పూర్వ చరిత్రనుబట్టి, ఎదుగుదలనుబట్టి, వైవాహిక స్థితినిబట్టి, వయస్సునుబట్టి, అక్కరలనుబట్టి, వ్యక్తిత్వాన్నిబట్టి వ్యత్యాసంగా ఉంటారు. దేవుడు నెమలిని, కొంగను సృజించినవాడే, అవి రెండు వ్యత్యాసంగా ఉండునట్లే ఆయన వాటిని చేశాడు. నిన్ను రక్షించిన ప్రభువే నన్ను కూడా రక్షించాడు. నీలో నివసిస్తున్న పరిశుద్ధాత్మయే, నీ ప్రక్కన కూర్చున్న క్రైస్తవునిలో కూడా నివసిస్తున్నాడు. నిన్ను తన బిడ్డగా పిలుస్తున్న తండ్రియే, స్థానిక సంఘంలోని ప్రతి సభ్యుని తన బిడ్డగా స్వీకరించాడు.

అవును, నీ చుట్టు చూస్తున్నావ్. దేవుని పిల్లలుగా వారు ఎల్లప్పుడు జీవించడం లేనట్టు నీకు కన్పిస్తుంది. నేను తప్పు చేసినప్పుడు, ప్రేమతో నన్ను సహించుమని దేవుడు నిన్ను కోరుతున్నాడు. నీవు తొట్రుపడినప్పుడు, నిన్ను సహించుతూ ఉండమని దేవుడు నావైపు చూస్తున్నాడు. మన మధ్య ఒకరినొకరు వేరుచేసుకొను తత్వముంటే (ఏర్పాటు

తత్వముంటే), క్రీస్తునందు నీవు ఎదుగలేవు, నేను కూడా ఎదుగలేను.

## ముగింపు

లోకమంతా చూచునట్లు దేవునిచే సృజింపబడిన విశ్వాసపు సమాజమును క్రీస్తు శరీరం అనుగ్రహిస్తుంది. సంఘంలోని జనులు – సహవాసాన్ని, నిరీక్షణను, ప్రోత్సాహాన్ని, బలాన్ని కనుగొనగలరు. దేవుని స్వభావమునుండి మనకు ఏకత్వం వస్తుంది. ఈ హేతువుచేత, "సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటయందు శ్రద్ధ" గలవారమైయుండాలి.

స్థానిక సంఘంలో ఐక్యతను కాపాడుకోడానికి నీవు ఏమి చేయగలవు?

**స్థానిక సంఘం ఏకంగా ఉండడమనేది నీ జీవిత ప్రాధాన్యతలలో అధిక స్థానంలో ఉండేలా చూడు**. దానికి ఎక్కువ విలువకట్టు. స్థానిక సంఘం కట్టబడి దాని ఐక్యత బలపడునట్లుగా దేవునికి ప్రార్థించు. ఐక్యతకొరకైన నీ వ్యక్తిగత ప్రార్థనలను దేవుడు వింటాడు.

**స్వభావ లక్షణాలను సర్దుబాటు చేసికో**. భేదానికి స్వార్థమో, గర్వమో కారణమై ఉండవచ్చు. దేవుని గొప్పతనం ఎదుట ఆ రెండును అంతరించిపోతాయి. ప్రజలతో మనకున్న నిజమైన తంటా ప్రజలు కారు. మనలో ప్రతి ఒక్కరు దేవుని సరియైన విధంగా ఎరుగకపోవడమే. మనం దేవుని గూర్చి పాటలు పాడాలి; దేవుని ఘనపరచే కీర్తనలు చదవాలి. మనం దేవుని సన్నిధిలో కూర్చుండి మన ధ్యానం ఆయనవైపుకు మళ్లించాలి. ప్రజలవైపు మన దృష్టి ఎలా మార్పు చెందుతుందో మనమే ఆశ్చర్యపోతాం.

**చర్య తీసికో**. సంఘం యొక్క ఏకత్వానికి ప్రత్యేకించి ఏది పని చేస్తుందో గుర్తించి, దాన్ని చేయనారంభించు. అది ఒకని వెనుక మాట్లాడడం మానుకొనడమే కావచ్చు, ఒకనితో సమాధానపడడం కావచ్చు, బాంధవ్యాలు సరిచేయబడడానికి మొదటి అడుగు వేయడమే కావచ్చు. ప్రతివారం ఎవరికో ఒకరికి ప్రోత్సహించే ఉత్తరం పంపడమే కావచ్చు. లేదా సంఘంలో ఎవరితో సంబంధం లేని ఒకరిని "చేరదీసే" ప్రయాసలో ఉండవచ్చు.

ఒకరినొకరు ప్రేమతో సహించాలి. ఇతరులను సహించడంలో నీకు సమస్య ఉంటే, ఆ పోరాటాన్ని జయించేలా దేవునికి ప్రార్థించు. ఆ జనులకొరకు ప్రార్థించుతూ వారి విషయమై దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు.

"ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటయందు" నీవు శ్రద్ధ కలిగియున్నట్టయితే, యోహాను 17లోని తన ప్రార్థనకు ప్రభువు జవాబును కనుగొంటాడు – ఆయన ప్రజలు ఆత్మయందు ఏకమైయుంటారు – ప్రభువునందు ఏకమైయుంటారు.

---

సూచనలు

[1]"వినయము" అనేదానికి గ్రీకు పదం – *tapeinophrosune*. అది దీన మనస్సును సూచిస్తుంది. దేవుని ఆదేశాలు, క్రీస్తు యొక్క మాదిరి అనేవాటి వెలుగులో నిజంగా అయోగ్యుడననే భావనను సూచిస్తుంది. [2]"సాత్వికము" అనేదానికి

గ్రీకు పదం – *prautes*. ఊరడించు స్వభావంగల వ్యక్తులకు లేక వస్తువులకు గ్రీకులు దాన్ని వాడుతూ ఉంటారు. కాలిన గాయం యొక్క బాధకు ఉపశమనం కలిగించే పూతమందువంటిది. ప్రజలతో మనం గట్టిగాను మృధువుగాను ఉండేలా అది చేస్తుంది. గట్టిగా ఉండేటప్పుడు గట్టిగా, మృధువుగా ఉండడం శ్రేష్ఠమైతే మృధువుగా ఉంచుతుంది. [3]*Aesop's Fables* (Norwalk, Conn.: Heritage Press, 1969), 23.

## ఐక్యత

"దేవుడు తన ప్రజలను ఏకంగా ఉండగోరాడు గాని ఒకేవిధంగా ఉండగోరలేదు."

"కూడి వచ్చుట ఆరంభం, కలిసియుండుట అభివృద్ధి, కలిసి పని చేయడం విజయం."

"మనం యితరులతో పొందిక కలిగియుండాలంటే, క్రీస్తుతో అనుగుణం గలవారమై ఉండాలి."

"నరుడు వాయిద్య బృందము; దేవుడు దానిని నిర్వహించేవాడు."

"ఇరు పక్షాలు సద్గుణాన్ని గుర్తించడంవలన ఐక్యత వస్తుంది."

మెడ్‌ఫోర్డ్ ఇవాక్స్

## క్రీస్తు యొక్క రూప చిత్రాలు

టెక్సాస్, శాన్ ఆంటోనియోలోని ఆల్‌మో ముఖ ద్వారానికి సమీపంలో గోడమీద ఒక మనిషి రూపచిత్రం వ్రేలాడుతుంది. అది అక్కడ ఎందుకుందో ప్రక్కన శిలా శాసనం చెప్తుతుంది.

> జేమ్స్ బట్లర్ బోన్‌హేమ్ – అతని పటం ఏదీ లేదు. ఈ రూప చిత్రం అతని అన్న కుమారునిది. మేజర్ జేమ్స్ బోన్ హేమ్ ఎక్కువగా చనిపోయిన అతని చిన్నాయనను పోలి ఉంటాడు. మన స్వతంత్ర్యంకొరకు చనిపోయినవానిని ప్రజలు ఎరిగేలా కుటుంబంచే అది యిక్కడ ఉంచబడింది.

క్రీస్తు యొక్క రూప చిత్రం కూడా ఏదీలేదు. కాని సంఘం ఆయనలోనికి ఎదిగి, "ఆయననుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణముచొప్పున పనిచేయుచుండగా," అందులో లోకం క్రీస్తును గుర్తిస్తుంది.

*గలతీయులకు/ఎఫెసీయులకు*

లెరోయ్ లాసన్